W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక






భద్రాద్రి కొత్తగూడెం

22-11-2025



07

## సంక్రాంతి నాటికి పనులు పూర్తి చేయాలి

సంక్రాంతి నాటికి సబ్ స్టేషన్ పనులు యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రి శుక్రవారం రఘునాధపాలెం మండల వి. వెంకటాయపాలెంలో మంచుకొండ ఎత్తిపోతల పథకం కు అనుసంధానంగా చేపట్టిన 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు.

# మోసం గుట్టు రట్టు

## నమ్మితే అంతే సంగతులు!

- 500కే 30 లక్షల ప్లాట్' లక్కీడ్రా స్కామ్!
- స్థలం విలువ 7 లక్షలు.. చూపించింది 20 లక్షలు!
- అమాయకులను బురిడీ కొట్టించిన వినయ్ కుమార్ అండ్ గ్యాంగ్!
- ఖమ్మంలో 14 మంది ముఠా అరెస్ట్!

04

ఖమ్మం మహా

ఖమ్మం నగరంలో అమాయక ప్రజలను టార్గెట్‌గా చేసుకొని కోట్లు కొల్లగొట్టేందుకు వేసిన అతిపెద్ద మోసపు లాటరీ స్కీమ్ గుట్టును వన్ టౌన్ పోలీసులు రట్టు చేశారు. కేవలం 500కే 30 లక్షల విలువైన ల్యాండ్‌ను అందిస్తున్నట్లు నమ్మబలికి, 2026 సంక్రాంతి మెగా బంపర్ ఆఫర్ లక్కీడ్రా పేరుతో పకడ్బందీగా పథకం వేసిన 14 మంది ముఠాను ఖమ్మం వన్ టౌన్ ఎస్ఐ మౌలానా ఆధ్వర్యంలో అదుపులోకి తీసుకున్నారు.



### స్కామ్ మాస్టర్ ప్లాన్..


ఈ మోసానికి ప్రధాన సూత్రధారి ఆలస్యం వినయ్ కుమార్ (24)గా పోలీసులు గుర్తించారు. స్తంభానినగర్‌లోని రెడ్డి బోయిన నిలయం అపార్ట్‌మెంట్, ఫ్లాట్ నంబర్ 102లో నివాసం ఉంటున్న వినయ్ కుమార్, ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండానే లాటరీ స్కీమ్‌కు సంబంధించిన బుక్స్‌ను భారీగా ప్రింట్ చేయించాడు. ఒక్కొక్కటి 100 పేజీల చొప్పున మొత్తం 50 పుస్తకాలు (5000 టోకెన్లు) ముద్రించి, ఒక్కో టోకెన్‌ను 500 చొప్పున విక్రయించడం ద్వారా ?25 లక్షలు వసూలు చేయాలని ప్రణాళిక వేశాడు.



08

## అనధికారిక ర్యాంపుల వద్ద ట్రెంచ్ స్పందించిన మండల అధికారులు

బూర్గంపహాడ్ మహా: బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా ఉన్న అనధికారిక ర్యాంపు వద్ద శుక్రవారం మండల అధికారులు జెసిబి సహాయం తో ట్రెంచ్ కొట్టారు. తాసిల్దార్ ప్రసాద్, ఎస్సై మేడాప్రసాద్, అదనపు ఎస్సై నాగ బిక్షంల తో కలిసి మండల వ్యాప్తంగా ఉన్న గొమ్మూరు, సారపాక బ్రిడ్జి కింద, మండల కేంద్రంలోని దోమల వాగు దగ్గర జెసిబి తో గోతులు తీయించారు.



03

## శంకుస్థాపనలలో కూరుకుపోయిన దశాబ్దపు కథ!

ఖమ్మం జిల్లాలోని ఎర్రుపాలెం మండలంలో కోట్లాది రూపాయల అంచనా వ్యయంతో ప్రారంభించిన కీలక అభివృద్ధి పథకాలు, ప్రజా సంక్షేమ ప్రాజెక్టులు దశాబ్ద కాలంగా నిర్లక్ష్యం పాలై, కేవలం శిలాఫలకాలకే పరిమితమయ్యాయి.



06

## కట్టుకథల మాటున రక్తపాతం!

భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ విడుదల చేసిన ఒక అత్యంత సంచలనాత్మక పత్రికా ప్రకటన దేశవ్యాప్తంగా రాజకీయ, భద్రతా వర్గాలలో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఇటీవల ఆంధ్రప్రదేశ్-తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో జరిగినట్లు ప్రకటించిన ఎన్‌కౌంటర్లను ఈ కమిటీ ఖండించడమే కాక, వాటిని అత్యంత క్రూరమైన బూటకపు హత్యకాండ గా అభివర్ణించింది.

# ప్రీ టెస్ట్ జనగణన సర్వే ఆదర్శం కావాలి

## ఆర్టిఐ, కోర్టుల ద్వారా కూడా సమాచారాన్ని పొందలేరు

## జన గణన అధికారులకు ప్రజలు సమాచారం నిష్పక్షపాతంగా అందించండి

### జన గణన డైరెక్టర్ భారతి హెూలీ హేరీ, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**పినపాక,మహా:** జనగణన ప్రక్రియలో సవాళ్లు, సమస్యలను గుర్తించడం కోసం ప్రీ టెస్ట్ జనగణ కార్యక్రమం డిజిటల్ రూపంలో నిర్వహించడం జరుగుతుందని జనగణన డైరెక్టర్ భారతి హెూలీ హేరీ అన్నారు. శుక్రవారం పినపాక రైతు వేదికలో జనగణన ఎన్యుమరేటర్ల కు, సూపర్‌వైజర్లకు నిర్వహించిన సమావేశానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ డేటా సేకరణ కోసం ఉపయోగించే మొబైల్ యాప్, ఇతర డిజిటల్ సాధనాలను పరీక్షించడం,ముందుగా సిద్ధం చేసుకున్న ప్రశ్నలు, పద్ధతులను మూల్యాంకనం చేయడం, లాజిస్టిక్స్, శిక్షణ ప్రభావం, ప్రింటింగ్ ప్రక్రియలు వంటి వాటిని అంచనా వేయడం కోసం ఈ సర్వే నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. ఎటువంటి అనుమానాలున్న వెంటనే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ సర్వే తెలంగాణ రాష్ట్రంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక, సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం, నల్గొండ జిల్లా తిప్పర్తి మండలంలో జరుగుతుందని తెలిపారు. అనంతరం జనగణన డైరెక్టర్ భారతి హెూలీ హేరీ మాట్లాడుతూ ప్రీ-టెస్ట్ జనగణన అనేది 2027లో జరగనున్న జాతీయ జనగణనకు ముందు నిర్వహించే ఒక పరీక్ష అన్నారు. ఇది నవంబర్ 10 నుండి 30 జరుగుతోందన్నారు. పినపాకలో 7 రెవెన్యూ గ్రామాల్లో సర్వే జరుగుతోందన్నారు. 44 మంది టీచర్లకు



ఎన్యుమరేటర్లగా, ఏడుగురికి సూపర్‌వైజర్లుగా బాధ్యతలు అప్పగించా మన్నారు. ఈ సర్వేలో కుటుంబాల వివరాలతో పాటు, ఆహార అలవాట్ల వంటి ప్రశ్నలు ఉంటాయన్నారు. డిజిటల్ పరిజ్ఞానంతో మొదటిసారిగా, డేటాను సేకరించడానికి ఎన్యుమరేటర్లు మొబైల్ యాప్‌ను ఉపయోగిస్తారని తెలిపారు. మొబైల్ యాప్ లో అనుమానాలు ఉంటే వెంటనే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఒక్కో ఎన్యూరేటర్ కు సుమారు 150 నుంచి 200 ఇండ్లను కేటాయించామన్నారు. వారి సెల్‌ఫోన్లలో డిజిటల్ లేఅవుట్, హౌస్ లిస్టింగ్ అనే రెండు యాప్ లను ఇన్స్టాల్ చేశామని ప్రస్తుతం ఆయా ఇండ్లలోని కుటుంబాల వివరాలన్నీ ఈ యాప్లోనే నమోదు చేస్తున్నారని తెలిపారు.భారత రిజిస్ట్రార్ జనరల్ కార్యాలయం అధికారికంగా ఈ నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ప్రజలు తమ గృహ వివరాలను స్వయంగా నమోదు చేసుకునే అవకాశం కూడా కల్పించారని తెలిపారు. ఈ ప్రీ-టెస్ట్ కార్యక్రమంలో భాగంగా గ్రామాలు, గ్రామాల ప్రాజెక్టుల వారీగా లే-అవుట్ మ్యాప్‌లను సిద్ధం చేశామన్నారు. గృహాల సంఖ్య, కుటుంబ సభ్యులు, సౌకర్యాల వివరాలు, గృహ నిర్మాణం, విద్యుత్, నీటి వసతుల వంటి అంశాలను సేకరించి పూర్తిస్థాయిలో డిజిటల్ చేస్తున్నామని తెలిపారు. అధికారులు సేకరించిన వివరాలు పూర్తిస్థాయిలో గోప్యంగా ఉంచబడతాయని, ఆర్టిఐ ద్వారా కూడా ఈ సమాచారాన్ని సేకరించలేరు అన్నారు. కోర్టుకు కూడా ఈ సమాచారాన్ని అడిగే హక్కు లేదని తెలిపారు. కావునప్రజలు అధికారులకు పూర్తి సహకారం అందించాలన్నారు. కనుక ప్రజలు ముఖ్యమైన ఈ ప్రక్రియలో పాల్గొని, మీ సమాచారాన్ని సరిగ్గా నమోదు చేయగలరని ఆమె కోరారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో దేశంలో ఏ ప్రాంతం వారు ఉన్నా, ఇతర దేశాల వారు ఉన్నా కూడా ఈ గణనలో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఎటువంటి అనుమానాలు లేకుండా ఇంటికి వచ్చే జనకరణ అధికారులకు ప్రజలు పూర్తి వివరాలు తెలియజేయవచ్చని కోరారు.

## మారుతి సుజుకి కొత్త నమూనా కార్ ప్రారంభించిన మట్టా దయానంద్






**సత్తుపల్లి, మహా:** పట్టణ పరిధిలోని మారుతి సుజుకి షోరూంలో నూతనంగా విడుదలైన విక్టోరియాస్ కొత్త నమూనా కారు ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా మట్టా దయానంద్ విజయకుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూం మేనేజర్ నిమ్మగడ్డ శ్రీనివాస్, సిబ్బందికి దయానంద్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం టెస్ట్ డ్రైవ్ నిర్వహించి విక్టోరియాస్ కార్ పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదే చెన్నారావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కమల్ పాషా, బత్తుల భరత్, టాటా షోరూం మేనేజర్ సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్లు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## సత్తుపల్లి పట్టణంలో మట్టా దయానంద్ పర్యటన

**సత్తుపల్లి,మహా:** పట్టణ పరిధిలోని పలు వార్డులలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఐదవ వార్డ్ లో అనారోగ్యంతో బాధపడుతున్న చంద్రగిరి కృష్ణమాచారి, నరుకుళ్ళ కస్తూరి, కల్పతరువు రోడ్డులో



వెలసాల వెంకటాచారి, వెంగళరావునగర్ వీధి నెంబర్ 13 లో భీమిరెడ్డి కృష్ణారెడ్డి, స్నేహ స్కూల్ రోడ్డులో కల్పన లను పరామర్శించి ఆరోగ్యంపై పలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నారావు, కమల్ పాషా, మాజీ మున్సిపల్ దూదిపాల రాంబాబు, నాగుల్ మేర, కంటే నాగలక్ష్మి, అప్పారావు, గాఫర్, ఐ.శ్రీను, భాస్కర్, మానుకోట ప్రసాద్, సన్నీ పాల్గొన్నారు.

## శిక్షణ ఉపాధికి బాటలు

**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** శిక్షణ అనేది ఉపాధికి దారి చూపించడంతోపాటు ఆర్థికంగా కుటుంబానికి భరోసాగా నిలుస్తుందని సింగరేణి డీజీఎం పర్సనల్ కేసా నారాయణరావు అన్నారు. సింగరేణి సంస్థ సింగరేణి సేవా సమితి ద్వారా సింగరేణి గృహీణులతోపాటు



పరిసర ప్రాంత మహిళలకు వృత్తి శిక్షణ తరగతుల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో 2025-26 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సేవా సమితి కార్పొరేట్ ఏరియా బాబుక్యాంప్, ఎన్.కే.నగర్ ఏరియా సేవాసెంటర్ లో నిర్వహిస్తున్న ఉచిత మగ్గం వర్క్, టైలరింగ్ శిక్షణా తరగతులను శుక్రవారం డిజిఎం(పర్సనల్) వెల్ఫేర్ కేసా నారాయణరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఇస్తున్న శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ముఖ్యంగా ఈ యొక్క వృత్తి విద్యా కోర్సులకు క్రమం తప్పకుండా హాజరవుతూ శ్రద్ధగా నేర్చుకోవాలని కోరారు

## సామినేని హంతకులను అరెస్టు చేయాలి

**ఖమ్మం సిటీ, మహా:** సీపీఐ (ఎం) రాష్ట్ర నాయకులు సామినేని రామారావు హంతకులను తక్షణమే అరెస్టు చేసి, చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అఖిలపక్షాల నేతలు ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ కు శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. అక్టోబర్



31వ తేదీ ఉదయం 5.30 గంటల ప్రాంతంలో చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన సీపీఐ (ఎం) నాయకులు సామినేని రామారావును ఆయన ఇంటి వద్దనే కొట్టంలో హత్య చేశారని తెలిపారు. అదే గ్రామానికి చెందిన బొర్రా ప్రసాద్, కంచుమర్తి రామకృష్ణ, మద్దినేని నాగేశ్వరరావు, కండ్రా పిచ్చయ్య, కొత్తపల్లి వెంకటేశ్వర్లుతో పాటు మరికొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు కత్తులతో పొడిచి అతి దారుణంగా హత్య చేశారని రామారావు భార్య స్వరాజ్యం ఫిర్యాదు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.

## విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

**నేలకొండపల్లి, మహా:** విద్యార్థులు మూఢ విశ్వాసాలకు వ్యతిరేకంగా శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవడంతోపాటు సమాజాభివృద్ధికి కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారి బి చలపతిరావు, మండల పరిషత్ పర్యవేక్షణ అధికారి సిహెచ్ రాజ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం జన విజ్ఞాన వేదిక నేలకొండపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ ను వారు ప్రారంభించారు. టాలెంట్ టెస్టులో మండల వ్యాప్తంగా 17 ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు




పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో ప్రథమ స్థానాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆరెగూడెం గెలుచుకోగా, ద్వితీయ స్థానాన్ని నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, తృతీయ స్థానాన్ని సింగారెడ్డిపాలెం గురుకుల పాఠశాల గెలుచుకున్నాయి. ప్రైవేటు పాఠశాలల విభాగంలో ప్రథమ స్థానాన్ని గౌతమ్ కాన్సెప్ట్ స్కూల్, ద్వితీయ స్థానాన్ని కొత్త కొత్తూరు ఎస్ఎఫ్ఎస్ హైస్కూల్, తృతీయ స్థానాన్ని చెరువుమాదారం చైతన్య భారతి విద్యాలయం గెలుచుకున్నాయి. పోటీలలో గెలుపొందిన విజేతలకు జన విజ్ఞాన వేదిక వారు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్ష కార్యదర్శులు సుంతరమోని నాగార్జున, సిహెచ్ భాస్కర్ రెడ్డి, జిల్లా బాధ్యులు ఇ .వెంకటేశ్వర్లు, బి రవి, కన్నెగంటి వెంకటయ్య, జయరాజు, బి తిరుమల ప్రసాద్, పి రామారావు తదితరులు పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
22-11-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# కట్టుకథల మాటున రక్తపాతం!

- దండకారణ్యంలో దారుణం
- హిడ్మా ఎన్‌కౌంటర్ బూటకమే
- విజయవాడలో బంధీ, మారేడుమిల్లిలో హత్యాకాండ
- ఫాసిస్ట్ ప్రభుత్వ దమనకాండకు నిదర్శనం
- చికిత్స కోసం వచ్చిన అగ్రనేతను పట్టుకుని క్రూర హత్య
- హిడ్మా, శంకర్ సహా 6గురిని కిరాతకంగా చంపారు
- నవంబర్ 23న దేశవ్యాప్తంగా నిరసనలకు పిలుపు
- భగత్ సింగ్, అల్లూరి చరిత్రలకు తోడుగా హిడ్మా వీరగాథ
- పీడిత ప్రజల నాయకుడిపై విష ప్రచారం
- మావోయిస్ట్ కేంద్ర కమిటీ సంచలన ప్రకటన



**ఖమ్మం బ్యూరో, మహా:** భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ విడుదల చేసిన ఒక అత్యంత సంచలనాత్మక పత్రికా ప్రకటన దేశవ్యాప్తంగా రాజకీయ, భద్రతా వర్గాలలో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఇటీవల ఆంధ్రప్రదేశ్–తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో జరిగినట్లు ప్రకటించిన ఎన్‌కౌంటర్లను ఈ కమిటీ ఖండించడమే కాక, వాటిని అత్యంత క్రూరమైన బూటకపు హత్యకాండ గా అభివర్ణించింది. కేంద్ర కమిటీ సభ్యుడు, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి అయిన కామ్రేడ్ మాడ్వి హిడ్మా , ఏఓబీ రాష్ట్రకమిటీ సభ్యుడు కామ్రేడ్ శంకర్ సహా మొత్తం ఆరుగురు కీలక నాయకులను పోలీసులు చట్టవిరుద్ధంగా అదుపులోకి తీసుకుని, అమానుషంగా హత్య చేశారని కమిటీ నిప్పులు చెరిగింది. ఈ దారుణ చర్యలకు నిరసనగా నవంబర్ 23న దేశవ్యాప్తంగా నిరసన దినంగా పాటించాలని సీపీఐ (మావోయిస్టు) ప్రజలకు ఉద్విగ్నభరితమైన పిలుపునిచ్చింది.

### విజయవాడలో ద్రోహం, అడవిలో హత్యాకాండ

పత్రికా ప్రకటనలో వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ మొత్తం ఉదంతం వెనుక ఒక చీకటి కుట్ర దాగి ఉంది. కామ్రేడ్ హిడ్మా, తన సహచరి కామ్రేడ్ రాజే, మరికొంతమంది నాయకులతో కలిసి కేవలం చికిత్స నిమిత్తం నిరాయుధులుగా విజయవాడ నగరానికి వెళ్లారు. అక్కడ చికిత్స పొందుతున్న క్రమంలో, లోపలి వ్యక్తుల ద్రోహం కారణంగా వారి కదలికలకు సంబంధించిన స్పష్టమైన సమాచారం పోలీసులకు చేరింది. కేంద్ర హోం మినిస్ట్రీ యొక్క ప్రత్యక్ష ఆదేశాల మేరకే ఆంధ్రప్రదేశ్ స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ (ఎస్ఐబీ) రంగంలోకి దిగింది. నవంబర్ 15వ తేదీన వారిని అదుపులోకి తీసుకున్న పోలీసులు, లొంగదీసుకునేందుకు ప్రయత్నించి విఫలమైన తర్వాత, అత్యంత క్రూరంగా హత్య చేశారు. ఈ హత్యలను కప్పిపుచ్చుకోవడానికి, అధికార యంత్రాంగం మారేడుమిల్లి అడవుల్లో ఎన్‌కౌంటర్ జరిగిందని, ఆయుధాలు దొరికాయని, ఆరుగురు చనిపోయారని ప్రకటించడం అంతా పచ్చి అబద్ధాల కట్టుకథ అని కేంద్ర కమిటీ ధృవీకరించింది. ఇదే తరహాలో, ఏఓబీ రాష్ట్రకమిటీ సభ్యుడు కామ్రేడ్ శంకర్ సహా మరికొంతమందిని కూడా పట్టుకుని హత్య చేసి, రంపచోడవరం ఏరియాలో ఎన్‌కౌంటర్ జరిగిందనే మరో కట్టుకథను అల్లారని కమిటీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తింది.

### ఫాసిజం నీడలో కార్పొరేట్ అజెండా

ఈ దారుణ హత్యలు కేవలం వ్యక్తిగత కక్ష సాధింపులు కాదని, ప్రస్తుత దేశంలో ఆర్ఎస్ఎస్ – బీజేపీ మనువాదుల ఫాసిస్టు దమనకాండకు నిదర్శనమని మావోయిస్టు కేంద్ర కమిటీ ప్రకటించింది. హత్యలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నం చేస్తున్న ఫాసిస్టు ప్రభుత్వం, కార్పొరేట్ల ప్రయోజనాలను కాపాడటం కోసమే ఈ రక్తపాతాన్ని సృష్టిస్తోందని ఆరోపించింది. దేశ సంపదను, ప్రకృతి వనరులను కార్పొరేట్లకు అప్పజెప్పడానికి వ్యతిరేకంగా జరుగుతున్న ప్రజా పోరాటాలన్నింటినీ విచ్ఛిన్నం చేయడానికే ఈ అణచివేత విధానాలను అనుసరిస్తున్నారని కమిటీ పేర్కొంది. ఎన్నికల కమిషన్ సైతం మోదీకి 'గోది' కమిషన్‌గా మారిపోయిందని, దేశంలో ప్రతిపక్షాల ఉనికిని సైతం తుడిచిపెట్టేందుకు కుట్ర జరుగుతోందని ప్రకటనలో ఘాటుగా విమర్శించారు.

## చెదరని వీరగాథ పీడిత ప్రజల నాయకుడు హిడ్మా

బూటకపు హత్యలకు గురైన కామ్రేడ్ హిడ్మాకు, చివరి వరకు ఉద్యమ స్ఫూర్తిని నిలబెట్టిన కామ్రేడ్ శంకర్, కామ్రేడ్ రాజే, కామ్రేడ్ చైతు, కామ్రేడ్ కమూ, కామ్రేడ్ మల్లాల్, కామ్రేడ్ దేవేలకు సీపీఐ (మావోయిస్టు) శిరస్సు వంచి వినమ్రంగా శ్రద్ధాంజలి ఘటించింది. చత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో పేద ఆదివాసీ కుటుంబంలో జన్మించిన హిడ్మా, దండకారణ్య ఉద్యమంలో అంచలంచెలుగా ఎదిగారు. చిన్న వయసులోనే బాసగూడ దళంలో చేరి, మిలిటరీ రంగంలో అపారమైన అనుభవాన్ని గడించారు. మిలిటరీ చర్యలకు మెరుగైన పథక రచనలు చేసి, వందలాది ఆయుధాలను స్వాధీనం చేసుకుని పీఎల్జీఏను సాయుధం చేయడంలో ఆయన పాత్ర అద్వితీయమైనది. ఆయన నాయకత్వంలోనే దక్షిణ సబ్ జోన్‌లో 'జనతన సర్కార్లు' నిర్మాణమయ్యాయి. పాలకవర్గ మీడియా హిడ్మాను ఎంతగా దుర్మార్గుడిగా చిత్రీకరించడానికి ప్రయత్నించినా, ప్రజల గుండెల్లో ఆయన స్థానం ఎప్పటికీ చెరిగిపోనిదని కేంద్ర కమిటీ ఉద్ఘాటించింది. భగత్ సింగ్, కొమురం భీం, అల్లూరి సీతారామరాజుల చరిత్ర లాగానే, హిడ్మా చరిత్ర కూడా భారత విప్లవోద్యమంలో చెరగని ముద్ర వేస్తుందని, ఆయన కేవలం ఆదివాసీ సముదాయానికి మాత్రమే కాక, పీడిత ప్రజలందరికీ నాయకుడిగా చరిత్రలో నిలిచిపోతారని ప్రకటన ముగించింది. ఆయన కొనసాగించిన విప్లవ సాంప్రదాయాలను, స్ఫూర్తిని నింపుకుని ఉద్యమాన్ని కొనసాగిస్తామని కేంద్ర కమిటీ శపథం చేసింది.

## మణుగూరు- ఇ బయ్యారం రోడ్



**మణుగూరు, మహా:** మణుగూరు నుంచి ఏడుళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ వరకు రహదారి దయనీయ పరిస్థితి, రాత్రివేళ లైటింగ్ లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులను తక్షణమే పరిష్కరించాలని అఖిలపక్ష పార్టీలు, సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై శుక్రవారం అఖిలపక్ష పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో మణుగూరు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేయడంతో పాటు భద్రాచలం సబ్ కలెక్టర్, జిల్లా కలెక్టర్‌లకు మెయిల్ ద్వారా వినతిపత్రాలను పంపారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. మణుగూరు– ఏడుళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ రహదారి పూర్తిగా గోతుల మయమైందని, ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నార న్నారు. సమస్య తీవ్రతను ప్రభుత్వం గుర్తించి వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రమాదాలు నివారించేందుకు లైటింగ్ ఏర్పాట్లు తప్పనిసరిగా చేయాలని కోరారు. సమస్యను ఇప్పటికే అధికారుల దృష్టికి తీసుకెళ్లామని, త్వరలో ఎమ్మెల్యే పాయం దృష్టికి కూడా తీసుకెళ్తామని తెలిపారు. ప్రభుత్వం, అధికారులు, ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యం కొనసాగిస్తే అఖిలపక్ష పార్టీలు, సంఘాలు కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్ మధుసూదన్ రెడ్డి, బత్తుల వెంకటేశ్వర్లు, దుగ్యాల సుధాకర్, జక్కుల రాజబాబు, తోట రమేష్, జి వెంకటేశ్వర్లు, వై పూర్ణచందర్ రావు, యార్లగడ్డ రాజా, మద్దెల భద్రయ్య, లింగంపల్లి రమేష్, రవి, బోయిల్ల వెంకటేశ్వర్లు, కొండయ్య, చిట్యాల రజిత, జె సూర్యనారాయణ, తురక మధు, వేర్పుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఉద్యోగుల సమస్యలపై సమీక్ష



**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** సింగరేణి సంస్థ సిఎండి ఎన్.బల రామ్, డైరక్టర్(పా) గౌతమ్ పోట్రు ఆదేశాల మేరకు శ్రీరాంపూర్ రీజియన్ లోని బెల్లంపల్లి, మందమర్రి, ఎస్‌టిపిపి, శ్రీరాంపూర్ ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ల అధికారులతో శుక్రవారం సింగరేణి ప్రధాన కార్యాలయ జిఎం(ఐఆర్ అండ్ పిఎం)ఛాంబర్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిఎం(పర్సనల్) ఐ ఆర్ అండ్ పిఎం కవితా నాయుడు కార్మికుల ఉద్యోగుల సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కవితా నాయుడు శ్రీరాంపూర్ రీజియన్ లోని బెల్లంపల్లి, మందమర్రి, ఎస్‌టిపిపి, శ్రీరాంపూర్ ఏరియాల వారిగా 2023–2024 సంవత్సరాలలో గుర్తించబడిన దీర్ఘకాలిక గైర్హాజరైన ఉద్యోగులపై తీసుకున్న క్రమశిక్షణాచర్యల గురించి గైర్హాజరు కాకుండా ఇతర కారణాల ద్వారా గుర్తించబడిన కేసులలో తీసుకున్న క్రమశిక్షణాచర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. జనరల్ మేనేజర్(పర్సనల్)కవితా నాయుడుతో పాటు, ఏజిఎం(పర్సనల్)లు జి.రాజేంద్ర ప్రసాద్, కే.అజయ్ కుమార్ పాల్గొన్నారు.

## సీఎం పర్యటన ఏర్పాట్లు ప్రభుత్వ ప్రతిష్ఠకు తగ్గట్టుగా ఉండాలి



**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రానున్న సందర్భంగా ఏర్పాట్ల పురోగతిని శుక్రవారం పరిశీలించి వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. యూనివర్సిటీ ప్రాంగణం మొత్తం ముఖ్యమంత్రి పర్యటనకు అనుగుణంగా తీర్చిదిద్దే పనుల్ని కలెక్టర్ విభాగాల వారీగా పరిశీలిస్తూ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆడిటోరియం, హాస్టల్ బ్లాక్, అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ లు, అంతర్గత రహదారుల మరమ్మత్తు వంటి కీలక ప్రదేశాలను సందర్శించి పనుల పురోగతిపై ఇంజనీరింగ్ యూనివర్సిటీ అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి పర్యటన సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో ప్రతీ పని వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఆలస్యానికి కారణమయ్యే అంశాలు ఏవైనా ఉంటే వెంటనే నివేదించాలని తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. యూనివర్సిటీ మొత్తం పరిశుభ్రత పచ్చదన సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రతి విభాగాన్ని అందంగా మార్చేందుకు ఎంపీడీవోలను ప్రత్యేక విభాగాలకు కలెక్టర్ నియమించారు.

# మోసం గుట్టు రట్టు..!

- నమ్మితే అంతే సంగతులు!
- '500కే 30 లక్షల ప్లాట్' లక్కీ డ్రా స్కామ్!
- స్థలం విలువ 7 లక్షలు.. చూపించింది 20 లక్షలు!
- అమాయకులను బురిడీ కొట్టించిన వినయ్ కుమార్ అండ్ గ్యాంగ్!
- ఖమ్మంలో 14 మంది ముఠా అరెస్ట్!



**ఖమ్మం, మహా:** ఖమ్మం నగరంలో అమాయక ప్రజలను టార్గెట్‌గా చేసుకొని కోట్లు కొల్లగొట్టేందుకు వేసిన అతిపెద్ద మోసపు లాటరీ స్కీమ్ గుట్టును వన్ టౌన్ పోలీసులు రట్టు చేశారు. కేవలం 500కే 30 లక్షల విలువైన ల్యాండ్‌ను అందిస్తున్నట్లు నమ్మబలికి, 2026 సంక్రాంతి మెగా బంపర్ ఆఫర్ లక్కీ డ్రా పేరుతో పకడ్బందీగా పథకం వేసిన 14 మంది ముఠాను ఖమ్మం వన్ టౌన్ ఎస్‌ఐ మౌలానా ఆధ్వర్యంలో అదుపులోకి తీసుకున్నారు.

### స్కామ్ మాస్టర్ ప్లాన్

ఈ మోసానికి ప్రధాన సూత్రధారి ఆలస్యం వినయ్ కుమార్ (24)గా పోలీసులు గుర్తించారు. స్తంభానినగర్‌లోని రెడ్డి బోయిన నిలయం అపార్ట్‌మెంట్, ఫ్లాట్ నంబర్ 102లో నివాసం ఉంటున్న వినయ్ కుమార్, ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండానే లాటరీ స్కీమ్‌కు సంబంధించిన బుక్స్‌ను భారీగా ప్రింట్ చేయించాడు. ఒక్కొక్కటి 100 పేజీల చొప్పున మొత్తం 50 పుస్తకాలు (5000 టోకెన్లు) ముద్రించి, ఒక్కో టోకెన్‌ను 500 చొప్పున విక్రయించడం ద్వారా 25 లక్షలు వసూలు చేయాలని ప్రణాళిక వేశాడు.

### లోన్ తీసుకొని రిజిస్ట్రేషన్ జిమ్మిక్కులు

ఈ స్కామ్‌ను మరింత నమ్మశక్యంగా మార్చేందుకు, నిందితుడు వినయ్ కుమార్ నేరడ గ్రామంలో తన తల్లి ఆలస్యం నాగమణి పేరు మీద ఒక ల్యాండ్‌ను రిజిస్ట్రేషన్ చేయించాడు. వాస్తవానికి, ఆ స్థలం యజమాని చింతల అనూషకు కేవలం 7 లక్షలు మాత్రమే చెల్లించినా, ఐ కేఎఫ్ హెూమ్ లోన్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్యాంక్ నుండి తనఖా లోన్ తీసుకొని, రిజిస్ట్రేషన్ పత్రాలలో ల్యాండ్ విలువ 20 లక్షలుగా చూపించాడు. ఆ ల్యాండ్‌లో ఉన్న ఒక చిన్న రేకుల షెడ్‌ను కూడా అధిక విలువను నమ్మించేందుకు ఉపయోగించినట్లు విచారణలో తేలింది. తూర్పు ఫేసింగ్ గల 563 గజాల ఓపెన్ ప్లాటు (సుమారు 30 లక్షల విలువ) అంటూ ప్రజలను తప్పుదోవ పట్టించాడు.

### 13 మంది ఏజెంట్లు

తన పథకాన్ని అమలు చేసేందుకు, వినయ్ కుమార్ ఏకంగా 13 మందిని నియమించాడు. ఒక్కో 500 టోకెన్‌కు 50 చొప్పున కమిషన్ ఇస్తానని ఆశ చూపించి, వారి ద్వారా ప్రచారం చేయించి, టోకెన్లను విక్రయించాడు. ఈ ముఠాలో ఎ-2 నుండి ఎ -14 వరకు ఉన్న 13 మంది సభ్యులను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.పోలీసులు దాడులు నిర్వహించే సమయానికి, నిందితుడు వినయ్ కుమార్ అప్పటికే 533 మందికి టోకెన్లను అమ్మి 2,66,500/- వసూలు చేసినట్లు వెల్లడైంది. నిందితుడి వద్ద నుండి 27 లక్కీ డ్రా పుస్తకాలు, 533 టోకెన్ రశీదులు మరియు సెల్ ఫోన్‌ను పోలీసులు సీజ్ చేశారు. అదుపులోకి తీసుకున్న ఈ 14 మంది ముద్దాయిలను రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరచనున్నారు. ఈ సందర్భంగా, ఖమ్మం 1 టౌన్ పోలీస్ ఇన్స్పెక్టర్ ప్రజలకు కీలక విజ్ఞప్తి చేశారు. అటువంటి మోసపూరిత ప్రకటనలను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని, ఇలాంటి వ్యక్తుల గురించి తెలిస్తే వెంటనే పోలీస్ డయల్-100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

## సీఎం పర్యటన ఏర్పాట్లు ప్రభుత్వ ప్రతిష్ఠకు తగ్గట్టుగా ఉండాలి




**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రానున్న సందర్భంగా ఏర్పాట్ల పురోగతిని శుక్రవారం పరిశీలించి వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. యూనివర్సిటీ ప్రాంగణం మొత్తం ముఖ్యమంత్రి పర్యటనకు అనుగుణంగా తీర్చిదిద్దే పనుల్ని కలెక్టర్ విభాగాల వారీగా పరిశీలిస్తూ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆడిటోరియం, హాస్టల్ బ్లాక్, అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ లు, అంతర్గత రహదారుల మరమ్మత్తు వంటి కీలక ప్రదేశాలను సందర్శించి పనుల పురోగతిపై ఇంజనీరింగ్ యూనివర్సిటీ అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి పర్యటన సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో ప్రతీ పని వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఆలస్యానికి కారణమయ్యే అంశాలు ఏవైనా ఉంటే వెంటనే నివేదించాలని తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. యూనివర్సిటీ మొత్తం పరిశుభ్రత పచ్చదన సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రతి విభాగాన్ని అందంగా మార్చేందుకు ఎంపీడీవోలను ప్రత్యేక విభాగాలకు కలెక్టర్ నియమించారు. గ్రౌండ్ లెవెలింగ్, మొక్కలు నాటడం, రోడ్ల పక్కన హార్టికల్చర్ పనులు, చెత్త తొలగింపు వంటి సుందరీకరణ కార్యక్రమాలు తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన రోజున యూనివర్సిటీ ఒక ఆదర్శవంతమైన విద్యాసంస్థగా కనిపించాలనే లక్ష్యంతో పనుల్ని అమలు చేయాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఏలాంటి లోపాలు లేకుండా ప్రణాళిక బద్ధంగా పని చేయాలన్న దిశగా విద్యుత్ నీటి వసతులు భద్రత ట్రాఫిక్ నియంత్రణ మీడియా ఏర్పాట్లు వసతి సదుపాయాలు వంటి అన్ని విభాగాలు పరస్పరం సమన్వయంతో వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పర్యటన విజయవంతం కావాలంటే ప్రతి శాఖ సమిష్టిగా పనిచేయాలని అన్ని ఏర్పాట్లు ప్రభుత్వ ప్రతిష్ఠకు తగ్గట్టుగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా పరిపాలన పూర్తిస్థాయి సమన్వయంతో పని చేసి సకాలంలో అన్ని పనులు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలి అని కలెక్టర్ జితేష్ పాటిల్ ఆదేశించారు.

ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జగన్మోహన్ రాజు, మున్సిపల్ కమిషనర్ సుజాత, డిపిఓ అనూష, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్, ఎంపీడీవోలు కళాశాల ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో పెరుగుతున్న పేదరికం, నిరుద్యోగం




**నేలకొండపల్లి, మహా :** దేశంలో పేదరికం, నిరుద్యోగం పెరుగుతుంది అని. రాజ్యాంగ వ్యవస్థను బిజేపి నాశనం చేస్తుంది అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పేర్కొన్నారు. సిపిఐ వందేళ్ళ చరిత్రను ప్రజానీకానికి చాటేందుకు వందేళ్ళ ముగింపు సభ విజయవంతానికి ఈనెల 15న గద్వాల ప్రారంభమైన బస్సు జాత శుక్రవారం సూర్యాపేట జిల్లా నుంచి ఖమ్మం జిల్లాలోని పైనంపల్లి వద్ద జాతీయ సమితి సభ్యులు బాగం హేమంత రావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున వారికి స్వాగతం పలికారు. పైనంపల్లి నుండి నేలకొండపల్లి మండలం కేంద్రంకు బైక్ ర్యాలీని నిర్వహించారు జాతా కు నాయకత్వం వహిస్తున్న ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కుర్రమిద్దె శ్రీనివాస్ లను పూలమాలతో సన్మానించారు. తొలుత మండల కేంద్రంలోని ఖమ్మం తొలి శాసన సభ్యులు కర్నాటి కృష్ణయ్య స్థూపం వద్ద సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్. బాల నరసింహ అరుణ పతాకాన్ని ఆవిష్కరించి, కృష్ణయ్య స్థూపం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం మండల కేంద్రము లో సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.... బ్రిటిష్ వాళ్లకి ఎదురొడ్డి పోరాడి దేశానికి సంపూర్ణ స్వతంత్రం కావాలని మొట్టమొదటిసారిగా గర్జించిన పార్టీ సిపిఐ అన్నారు. దేశంలో రజాకారులకు, భూస్వామ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేసిన పార్టీ సిపిఐ అని తెలిపారు. భారతదేశంలో అనేక ఉద్యమాలను కమ్యూనిస్టు పార్టీ ముందుండి నడిపించిందని తెలిపారు. బిజెపి దేశం కోసం పోరాడలేదని, ఏ ఒక్క నాయకుడు కూడా ఒక్కరోజు జైలుకు వెళ్లలేదని తెలిపారు, దేశభక్తి పేరుతో ఓట్లు అడుగుతారని విమర్శించారు. మతోన్మాదంతో బిజెపి అధికారంలోకి వచ్చిందని. 10 సంవత్సరాల పాలనలో ఒక్క సమస్య పరిష్కారం చేయలేదని అన్నారు. దేశంలో ప్రజల మధ్య మత విద్వేషాలు భావోద్వేగాలు రెచ్చగొడుతూ వరుసగా అధికారం నిలబెట్టుకుంటున్నారని అన్నారు.దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు ఒప్ప చెప్పిందని అన్నారు. సంపన్నులు మరింత సంపన్నులుగా పేదలు మరింత పేదలుగా అవుతున్నారని తెలిపారు.రాజ్యాంగాన్ని ఉల్లంఘించి ఆదివాసులను మావోయిస్టులను జైల్లో పెడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంత రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్, ఏఐవైఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నాన్న బాల రామకృష్ణ, ఏఐటిసి జిల్లా కార్యదర్శి తోట రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యానికి మాయని మచ్చ

- ప్రభుత్వ ల్యాబ్ రిపోర్టు తప్పు!
- ప్రైవేట్‌కు పంపిస్తున్న డాక్టర్లు.
- థైరాయిడ్ రిపోర్టులో లోపాలు!
- రిపోర్ట్‌లో ఎఫ్ టి 3, ఎఫ్ టి 4 మిస్సింగ్.
- రోగికి వేలకు వేలు భారం!
- సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రిలో సంచలనం!
- ప్రభుత్వ ల్యాబ్‌లపై చర్యలు శూన్యం!


CLINICAL BIOCHEMISTRY



**సత్తుపల్లి , మహా:** పేద ప్రజల వైద్యానికి భరోసాగా నిలవాల్సిన ప్రభుత్వ ఆసుపత్రులు, వాటి అనుబంధ ల్యాబ్‌లు ఎంతటి నిర్లక్ష్యంతో పనిచేస్తున్నాయో తేటతెల్లం చేసే సంచలన ఘటన ఖమ్మం జిల్లా సత్తుపల్లి ఏరియాలో చోటుచేసుకుంది. థైరాయిడ్ సమస్య ఉందనే అనుమానంతో ప్రభుత్వ ఆసుపత్రిని ఆశ్రయించిన ఒక మహిళకు, అత్యంత కీలకమైన రక్త పరీక్షల నివేదికను అక్కడి డాక్టరే తిరస్కరించడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశమైంది. డాక్టరే స్వయంగా ప్రభుత్వ ల్యాబ్ రిపోర్టు తప్పని, ప్రైవేటు ల్యాబ్‌లలో పరీక్షలు చేయించుకోవాలని సూచించడం ప్రభుత్వ వైద్య వ్యవస్థ పట్ల ప్రజలకున్న విశ్వాసాన్ని పూర్తిగా దెబ్బతీసింది.

సత్తుపల్లి ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి కి చెందిన యం సుమలత (32 సం. / ఫీమేల్) అనే మహిళ థైరాయిడ్ పరీక్షల నిమిత్తం బుధవారం (నవంబర్ 19, 2025) రక్త నమూనాను ఇచ్చింది. ఆసుపత్రి నిబంధనల ప్రకారం, ఈ నమూనాను ఖమ్మంలోని తెలంగాణ డయాగ్నస్టిక్స్ హబ్‌కు పంపించడం జరిగింది. సిబ్బంది తెలిపినట్లుగా, రెండు రోజుల గడువు ముగియడంతో, శుక్రవారం (నవంబర్ 21, 2025) ఆమె 'క్లినికల్ బయోకెమిస్ట్రీ – ప్రొఫైల్ – థైరాయిడ్' నివేదికను అందుకుంది. అయితే, ఆ రిపోర్టును పట్టుకొని డాక్టర్‌ను సంప్రదించగా, నాణ్యత లేని ఆ నివేదిక చూసి వైద్యులు సైతం నివ్వెరపోయారు. రోగ నిర్ధారణకు, చికిత్స ప్రారంభించడానికి అత్యంత కీలకమైన ఫ్రీ టి 3 (ఎఫ్ టి 3) మరియు ఫ్రీ టి 4 (ఎఫ్ టి 4) హార్మోన్ల వివరాలు ఆ నివేదికలో ఎక్కడా లేవు. కేవలం టెస్ట్ టి 3, టెస్ట్ టి 4, టెస్ట్ టి ఎస్ హెచ్ వంటి ప్రాథమిక అంశాలు మాత్రమే పొందుపరచబడ్డాయి. ఈ అసంపూర్తి సమాచారంతో ఖచ్చితమైన చికిత్స అందించ లేమని డాక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న డయాగ్నస్టిక్ సేవలు సామాన్య ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడటం లేదనేది ఈ ఘటనతో మరోసారి రుజువైంది. డాక్టర్ చేతికి అందిన ప్రభుత్వ ల్యాబ్ రిపోర్టుపైనే పెన్నుతో చుట్టూ గీసి, ఎఫ్ టి 3, ఎఫ్ టి 4, టి ఎస్ హెచ్ పరీక్షలను వెంటనే ఖమ్మంలోని ప్రైవేట్ రక్త పరీక్ష కేంద్రాలలో చేయించుకోవాలని సూచించారు. అంటే, డబ్బులు లేక ప్రభుత్వ ఆసుపత్రిని ఆశ్రయించిన పేద రోగి, ఇప్పుడు ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా వేలకు వేలు చెల్లించి ప్రైవేటు ల్యాబ్‌లలో పరీక్ష చేయించుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఒక వైపు రోగికి థైరాయిడ్ హార్మోన్ స్థాయిలు (టి 3: 2.15 టెస్ట్ టఎన్ జి /ఎంఎల్ ఊ గా) అధికంగా ఉన్నట్లు రిపోర్టులో చూపించినప్పటికీ, నివేదిక పూర్తిగా లేకపోవడంతో, వైద్యం ఆలస్యమయ్యే ప్రమాదం ఏర్పడింది. తెలంగాణ డయాగ్నస్టిక్స్ ల్యాబ్‌లు అందిస్తున్న సేవల్లో లోపాలు, నాణ్యతా ప్రమాణాల కొరత తరచూ వెలుగులోకి వస్తున్నా, ఉన్నతాధికారులు మాత్రం చర్యలు తీసుకోవడం లేదు. కనీసం థైరాయిడ్ ప్రొఫైల్ వంటి సాధారణ పరీక్షల్లోనూ ముఖ్యమైన పారామీటర్లను విస్మరించడం, రోగుల ప్రాణాలతో చెలగాటమాడటమే అవుతుంది.

# ప్రధాన రోడ్లలో ఫుట్ పాత్ ఏర్పాటుకు చర్యలు

**ఖమ్మం,మహా:** నగరంలోని ప్రధాన రోడ్లలో ఫుట్ పాత్ ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ లోని, తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి ఖమ్మం నగరంలో ప్రధాన రోడ్లలో ఫుట్ పాత్ ల ఏర్పాటు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ చర్యల గురించి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం నగరంలో వైరా రోడ్డు, బైపాస్, ఇల్లందు రోడ్డు వంటి 8 ప్రధాన రోడ్లకు సంబంధించి ఫుట్ పాత్ ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఫుట్ పాత్ పై ఏర్పాటు చేయాల్సిన ప్లాంటేషన్, స్ట్రీట్ లైటింగ్,



టైల్స్, సైకిల్ ట్రాక్ ఏర్పాటు వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. నగరంలో అవసరమైన చోట ఫుట్ పాత్ వద్ద బస్ బే సైతం ఉండేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. దేశంలోని ఇతర నగరాలలో ఉన్న డిజైన్లను పరిశీలించి, ఖమ్మం నగర అవసరాలను దృష్టిలో పెట్టుకుని మంచి డిజైన్ తయారు చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. సెంట్రల్ డివైడర్ తో పాటు ఫుట్ పాత్ వే అధికంగా ఉండేలా చూడాలని అన్నారు. దాంతో పాటు పోల్స్, లైటింగ్ ప్రత్యేకంగా ఉండాలని అన్నారు. నగరంలో రాంగ్ సైడ్ డ్రైవింగ్ అరికట్టడానికి ఏఐ సాంకేతికత సహాయంతో దీనిని గుర్తించేలా ఏర్పాట్లు చేసి, రోడ్ల ప్రమాదాల నియంత్రణకు నగరంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఖమ్మం నగరంలో పలు చోట్ల గుంతలను పూడ్చి రోడ్లను మరమ్మత్తు చేశామని, ప్రస్తుతం లేన్ మార్కింగ్ పనులు కూడా జరుగుతున్నాయని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు వాహనదారులు పాటించేలా పకడ్బందీ పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ తెలిపారు.

# ఆర్టీసీ బస్‌ను డీ కొట్టిన డిసియం వ్యాన్



**దమ్మపేట, మహా :** మండల పరిదిలోని ముష్టిబండ సమీపం వద్ద శుక్రవారం జాతీయ రహదారిపై ప్రమాదం సంభవించింది. ఆర్టీసి బస్ ను డిసియం వ్యాన్ అతివేగంతో డీ కొట్టడంతో బస్ ఎదుటి బాగం అద్దాలు పగిలిపోయాయి.వ్యాన్ పల్టీ కొట్టింది. అదృష్ట వశాత్తు బస్ లో ప్రయాణీకులు లేక పోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కాగా వ్యాన్ లో ఉన్న డ్రైవర్ కు ,మరొక వ్యక్తి కి తీవ్రగాయాలయ్యాయి. స్థానిక విద్యుత్ ఎ.ఇ. సాయికిరణ్. ఫిర్యాదు మేరకు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు. సత్తుపల్లి వైపు నుండి అశ్వారావుపేట వైపు వెళుతున్న వ్యాన్ తన ఎదురుగా ఉన్న మరొక లారీని ఓవర్ క్రాస్ చేసే సమయంలో అశ్వారావుపేట నుండి సత్తుపల్లి వైపు వెళ్ళే ఆర్టీసీ బస్ ను డీ కొట్టినట్లు స్థానికుల సమాచారం. ఈ క్రమంలో బస్ ను తప్పించబోయి ప్రక్కన ఉన్న విద్యుత్ స్థంభాలకు పట్టుకొని ,లాక్కువెళడంతో ఆరు విద్యుత్ స్థంభాలు నేలమట్టం అయ్యాయి. వాటి విలువ దాదాపుగా 30 వేల పైగా ఉంటుందని అంచనా. ఆ సమయంలో విద్యుత్ తీగల క్రింద ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లు ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ముష్టిబండ గ్రామస్థులకు సాయంత్రం సమయానికి మరలా విద్యుత్ ను యదాతదంగా అందించడంలో ఏఇ సాయికిరణ్ కృషిని పలువురు అభినందించారు. ఈ ప్రమాద ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయగా యసై సాయికిషోర్ రెడ్డి కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

# మధిర ఎస్సీ కాలనీలకు మహర్దశ!



**మధిర, మహా:** మధిర నియోజకవర్గంలోని షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) కాలనీల సమగ్ర అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే మంజూరు చేసిన రూ. 20 కోట్ల ఎస్సీ సబ్ ప్లాన్ నిధులకు అదనంగా, ఇప్పుడు ఏకంగా రూ. 40 కోట్ల 98 లక్షల భారీ మొత్తాన్ని ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నిధులతో మధిర నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలోని ఎస్సీ కాలనీల్లోని ప్రతి వీధిని సీసీ రోడ్లుగా మార్చే మహత్తర కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టనుంది. తద్వారా నియోజకవర్గంలోని ఎస్సీ కాలనీల రూపురేఖలు పూర్తిగా మారిపోయి, మౌలిక వసతులు మెరుగుపడనున్నాయి. అభివృద్ధి పట్ల అంకితభావం చాటిన డిప్యూటీ సీఎం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మధిర నియోజకవర్గ శాసనసభ్యులు భట్టి విక్రమార్క మల్లు ప్రత్యేక చొరవ, నిరంతర కృషి ఫలితంగానే ఇంతటి భారీస్థాయి నిధులు మంజూరయ్యాయని నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మధిర నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చేబ్రోలు రమ మాట్లాడుతూ, "ఇంతటి భారీ స్థాయి నిధులు మంజూరు చేసి, అభివృద్ధి పట్ల తన అంకితభావాన్ని మరోసారి చాటిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కి మధిర నియోజకవర్గ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అని తెలిపారు.

# వనజీవి కీర్తిని విశ్వావ్యాప్తం చేసేందుకే బయోపిక్



**ఖమ్మం సిటీ, మహా:** చెట్లే సమస్త జీవకోటి మనుగుడకు ప్రాణాధారంగా తలచి, తన తుది శ్వాస వరకు మొక్కలు నాటుతూ జీవితాన్ని గడిపిన పద్మశ్రీ వనజీవి రామయ్య ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేయాలనే ఉద్దేశంతో వనజీవిరామయ్య పేరుతో ఆయన జీవిత చరిత్రను చిత్రంగా రూపొందిస్తున్నట్లు సినీ ధర్శకుడు వేముగంటి, నటుడు బ్రహ్మాజీ పేర్కొన్నారు. శుక్రవారం నగర శివారు ఇల్లెందురోడ్డులో గల నేచర్ వ్యాలీ వెంచర్లో వనజీవిరామయ్య చిత్ర షూటింగ్ ప్రారంభమైంది. దీనికి నగర మేయర్ పునుకొల్లు నీరజ ముఖ్య అతిథిగా పాల్గొని క్లాప్ కొట్టి షూటింగ్ ప్రారంభించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో డైరెక్టర్ వేముగంటి, నటుడు బ్రహ్మాజీలు మాట్లాడారు. కుటుంబాన్ని కంటే మొక్కలను పెంచడం కోసం తన జీవితాన్ని ధారపోసిన మహానుబావుడు వనజీవి రామయ్య అన్నారు. అటువంటి గొప్పవ్యక్తి ఆధర్మాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉండన్నారు.

## పట్టణ సమస్యలపై మున్సిపల్ కమిషనర్‌కు బీజేపీ విజ్ఞప్తి



**ఖమ్మం సిటీ, మహా:** ఖమ్మం పట్టణంలో నెలకొన్న పలు కీలక సమస్యలపై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకులు మున్సిపల్ కమిషనర్ అభిషేక్ ఆగస్త్య ను మున్సిపాలిటీ కార్యాలయంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. 1 టౌన్ అధ్యక్షులు గడీల నరేష్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. నగరంలో నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాల్లో రోడ్డు భద్రతా ప్రమాణాలను మెరుగుపరచాల్సిన ఆవశ్యకతను బీజేపీ నాయకులు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా, నగర విస్తరణలో భాగంగా ముఖ్యమైన ప్రదేశమైన ముస్తఫానగర్ గుర్రాల బొమ్మ సెంటర్ నందు రోడ్డు మార్గసూచికలు (సైన్ బోర్డులు), స్పీడ్ బ్రేకర్లు, లైటింగ్ లేకపోవడం వలన భారీ వాహనాల రాకపోకల సమయంలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. ఈ ప్రాణ నష్టాన్ని నివారించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. అంతేకాకుండా, స్థానిక 23వ, 24వ డివిజన్లకు అనుసంధానంగా ఉన్న ఏఎస్ఆర్ గవర్నమెంట్ జూనియర్ కళాశాల వద్ద కూడా స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం వలన పిల్లలు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. అలాగే, 41వ డివిజన్‌లోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద భక్తులు, ప్రజల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయం వద్ద కూడా స్పీడ్ బ్రేకర్లను వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. ముఖ్యంగా, అల్లీపూర్ రోడ్డు నందు రోడ్డు వ్యవస్థ దయనీయంగా ఉన్న పరిస్థితిని కూడా వారికి వివరించారు.

## కారేపల్లిలో ముదిరాజ్‌ల ర్యాలీ



**కారేపల్లి, మహా:** ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా కారేపల్లిలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కారేపల్లి పెద్ద చెరువు వద్ద ముదిరాజ్ సంఘం జెండాను ఎగరవేసి అక్కడి నుండి మోటర్ సైకిల్ ర్యాలీ తీశారు. ఈసందర్భంగా సింగరేణి మత్స్యశాఖ సహకార సంఘం అధ్యక్షులు తురక సాంబయ్య ముదిరాజ్ పేరుపల్లి మత్స్య సహకార సంఘం అధ్యక్షులు బుడిగ సత్యనారాయణలు మాట్లాడుతూ చేపల వేట వృత్తిగా జీవిస్తున్న ముదిరాజ్‌లకు ఏజన్సీలో మత్స్య సహకార సంఘాలలో సభ్యత్వం ఇవ్వాలని కోరారు. ఉచిత చేప పిల్లల పంపిణి బదులు నగదు బదిలీ చేయాలన్నారు. ముదిరాజ్‌లు ఐక్యంగా ఉండి సమస్యలు సాధించుకుందామని తెలిపారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు తురక నారాయణ, రామకోటి, గంగరబోయిన సత్యం, పెద్దమ్మ సత్యనారాయణ, చింతల సంపత్, గొడుగు శ్రీను, అక్కుల రామకృష్ణ, తురక రవి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన డీఎస్‌వో



**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలంలోని ధాన్యం కొనుగోల్ కేంద్రాలను జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్ శుక్రవారం తనిఖీ చేశారు. ఐకేపీ ఆధ్వర్యంలోని కారేపల్లి, మాధారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ఆయన కేంద్రాలలో ధాన్యం రాశుల తేమ శాతాన్ని పరిశీలించారు. కేంద్రంలో నిర్వహిస్తున్న రికార్డులను, పరికరాలను తనిఖీ చేశారు. నాణ్యమైన ధాన్యాన్ని కాంటా పెట్టించి వెంటనే కేంద్రాలకు కేటాయించిన మిల్లులకు తరలించాలన్నారు. డీఎస్‌వో వెంట ఏవో బీ.అశోక్‌కుమార్, సివిల్ సప్లయి ఆర్ఐ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు శాస్త్రీయ అవగాహన కల్పించాలి

కారేపల్లి, మహా : విద్యార్థులకు క్రింది స్థాయి తరగతులను నుండే శాస్త్రీయ అవగాహన కల్పించాలని జన విజ్ఞాన వేదిక మండల కన్వీనర్ బాలిన వెంకటరెడ్డి, గుత్తా ఫణికుమార్‌లు అన్నారు. శుక్రవారం కారేపల్లి మోడల్ స్కూల్‌లో టెకుముకి మండల స్థాయి టాలెంట్ టెస్టును నిర్వహించారు. ఈసంధర్భంగా వారు మాట్లాడుతూ సమాజం వెనకబాటుకు మూఢ విశ్వాసాలు కారణమవుతున్నాయన్నారు. సామాజిక అభ్యుదయానికి సైన్స్ ద్రోహతపడుతుందని తెలిపారు. విద్యార్థులతో పోటితత్వం, నైపుణ్యాలను పెంపొందిస్తే ఆదర్శవంతుల్కైన పౌరులుగా ఎదుగుతారన్నారు.



# శంకుస్థాపనలలో కూరుకుపోయిన దశాబ్దపు కథ!

**ఎర్రుపాలెం,మహా:** ఖమ్మం జిల్లాలోని ఎర్రుపాలెం మండలంలో కోట్లాది రూపాయల అంచనా వ్యయంతో ప్రారంభించిన కీలక అభివృద్ధి పథకాలు, ప్రజా సంక్షేమ ప్రాజెక్టులు దశాబ్ద కాలంగా నిర్లక్ష్యం పాలై, కేవలం శిలాఫలకాలకే పరిమితమయ్యాయి. గ్రామాలకు శుద్ధజలాలను అందించే లక్ష్యంతో చేపట్టిన జమలాపురం ఫేజ్%-%2 మంచినీటి పథకం అమలులో ఘోర జాప్యం జరగడం, అలాగే ఎస్సీ కమ్యూనిటీ హాల్ వంటి సామాజిక భవనాల నిర్మాణం కాగితాలకే పరిమితం కావడం స్థానిక ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని, ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. మంచినీటి సమస్యతోపాటు, నిధులు కేటాయించినా పనులు ముందుకు సాగక పోవడంపై "శిలాఫలకం ఉంది... పని లేదు" అని ప్రజలు నిలదీస్తున్నారు. ఈ నేపథ్యంలో, ఎర్రుపాలెం మండలంలో తాగునీటి సమస్యలు మరింత ముదురుతున్నాయా, ప్రభుత్వ పథకాల అమలు ఎందుకు ప్రాజెక్ట్ ఫలకాల వద్దే ఆగిపోతుందో పరిశీలించాల్సిన అవసరం ఏర్పడింది.

### జమలాపురం ఫేజ్-2లో నీరందని దుస్థితి

మండలంలో తాగునీటి సమస్యను పరిష్కరించడానికి ఉద్దేశించిన జమలాపురం మంచినీటి ప్రాజెక్ట్ ఫేజ్-2 పథకం తీవ్ర వివాదాలకు కేంద్ర బిందువైంది. 30 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్రారంభమైన ఈ పథకం కింద కేసిరెడ్డిపల్లిలో 10,000 లీటర్ల సామర్థ్యం గల ట్యాంక్ నిర్మాణం, 1.80 కిలోమీటర్ల పైపులైన్ వేసినట్లు శిలాఫలకం స్పష్టం చేస్తోంది. అయితే, 2013 జూన్ 24 న శంకుస్థాపన జరిగినప్పటికీ, పది సంవత్సరాలు దాటినా ఈ పనుల ప్రయోజనం ప్రజలకు అందడం లేదు. పైపులైన్‌లలో తక్కువ ఒత్తిడి, నీరు సక్రమంగా అందకపోవడం, నిల్వ ట్యాంక్ నిర్వహణ లేకపోవడం వంటి సమస్యల వల్ల గ్రామ ప్రజలు నిత్యం తాగునీటి కొరతను ఎదుర్కొంటున్నారు. కోట్ల రూపాయల ప్రాజెక్టు కాగితాలకే పరిమితం కావడంపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

### నాయకుల తీవ్ర ఆందోళన

ఎర్రుపాలెం మండలంలో కేవలం శిలాఫలకాలు మాత్రమే పెట్టి, పనులు మాత్రం పూర్తి చేయకపోవడం స్థానిక ప్రజలకు నిత్య సమస్యగా మారిందని సిపియం జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య తీవ్ర స్థాయిలో స్పందించారు. "అభివృద్ధి నామమాత్రంగా ఉంది. వేల కోట్లు కేటాయించినా మండల ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాలి," అని డిమాండ్ చేశారు. అదేవిధంగా, సిపియం ఎర్రుపాలెం మండల సెక్రటరీ మద్దాల ప్రభాకర్ మాట్లాడుతూ, ఎస్సీ సబ్ ప్లాన్ తీసుకురావడంలో సిపిఎం కీలకపాత్ర వహించిందని గుర్తుచేశారు. "అటువంటి ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు ఏమయ్యాయి? దీనికి అధికారులు సమాధానం చెప్పాలి," అంటూ ప్రశ్నించారు. ఎర్రుపాలెం మండల ప్రాంత ప్రజలు తమ అభివృద్ధి శిలాఫలకాల మీద కాకుండా నిజ జీవితంలో కనిపించాలని ఆకాంక్షిస్తూ, అధికారులను, పాలకులను నిలదీస్తున్నారు.

### కమ్యూనిటీ హాల్ కేవలం 'కాగితపు' కట్టడం!

**మంచినీటి పథకమే కాకుండా, కేశిరెడ్డిపల్లిలో ఎస్సీ సబ్ ప్లాన్ కింద నిర్మించాల్సిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ పరిస్థితి కూడా ఇంతే దారుణంగా ఉంది. రూ. 7 లక్షల అంచనా వ్యయం కేటాయించినట్లు శిలాఫలకం చెప్తున్నప్పటికీ, ఆ హాల్ నిర్మాణం కాగితాలపై మాత్రమే నిలిచిపోయింది. అభివృద్ధి పనులు దశాబ్దం దాటినా ముందుకు సాగకపోవడం విచారకరం. "శిలాఫలకం ఉంది... పని లేదు" అని కేసిరెడ్డిపల్లి ప్రజలు మండిపడుతున్నారు. శిలాఫలకం ముందు ముళ్లు, కలుపుమొక్కలు, పొదలు పెరిగిపోవడం అభివృద్ధిని ఎంతగా అణచివేశారో నిదర్శనంగా మారింది.**

## నల్ల బ్యాడ్జీలతో హెచ్ఎంఎస్ నిరసన

**మణుగూరు, మహా :** సింగరేణి మణుగూరు ఏరియాలో నిలిపివేసిన మెడికల్ బోర్డును వెంటనే పునఃప్రారంభించాలని హిందూ మజ్దూర్ సభ (హెచ్ఎంఎస్) ఏరియా ఉపాధ్యక్షురాలు కోడిపల్లి శ్రీలత డిమాండ్ చేశారు. శుక్రవారం ఏరియా జీఎం ఆఫీస్ ఎదుట నల్ల బ్యాడ్జీలతో హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మెడికల్ బోర్డు సమస్యపై సింగరేణి యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మెడికల్ బోర్డు నిలిపివేయడం వల్ల సింగరేణి కార్మికులు, వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

# సంక్రాంతి నాటికి సబ్ స్టేషన్ పనులు పూర్తి చేయాలి

**రఘునాథపాలెం,మహా:** సంక్రాంతి నాటికి సబ్ స్టేషన్ పనులు యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రి శుక్రవారం రఘునాథపాలెం మండల వి. వెంకటాయపాలెంలో మంచుకొండ ఎత్తిపోతల పథకం కు అనుసంధానంగా చేపట్టిన 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మంచుకొండ ఎత్తి పోతల పథకంలో ఉన్న పెద్ద మోటర్లకు సరిపడా విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రత్యేకంగా 33/11 కేవి సబ్ స్టేషన్ మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఎండాకాలం వచ్చేలోపు చెరువులో నీళ్ళు ఉండేలా చూడాలని, సంక్రాంతి నాటికి సబ్ స్టేషన్ నిర్మాణ పనులు పూర్తయ్యేలా యుద్ధ ప్రాతిపదికన పనులు జరగాలని అన్నారు. పైపులైన్ ద్వారా బుగ్గ వాగు నుంచి కామేపల్లి, రఘునాథ పాలెం మండలంలోని కొన్ని చెరువులకు నీరు నింపేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. రైతులు లాభసాటి పంట ఆయిల్ పామ్ సాగు



చేయాలని, అంతర్ పంటల వల్ల ఆదాయం లభిస్తుందని అన్నారు. 3 సంవత్సరాల సమయంలో పంట చేతికి వస్తుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో గోద్రెజ్ వారి పామాయిల్ ఫ్యాక్టరీ సైతం సంక్రాంతి నాటికి అందుబాటులోకి వస్తుందని అన్నారు. ఇందిరమ్మ చీరలను గ్రామీణ ప్రాంతాలలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు పంపిణీ చేయాలని అన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి బొట్టు పెట్టి, ఇందిరమ్మ చీర అందించాలని అన్నారు. పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ లోపు చీరల పంపిణీ పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. గ్రామాలలో మంజూరైన అభివృద్ధి పనులు త్వరగా పూర్తయ్యేలా స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పర్యవేక్షించాలని, పనులు నాణ్యతతో జరగాలని అన్నారు. మన ఊరు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రైతాంగానికి ఉపయోగపడే విధంగా రోడ్ల విస్తరణ చేయాలని అన్నారు.

## మండల స్థాయి టాలెంట్ టెస్ట్

**జూలూరుపాడు, మహా:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా జన విజ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్టు ను ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు శుక్రవారం నిర్వహించటం జరిగింది. ఈ టెస్టును తెలుగు, ఇంగ్లీష్ భాషలలో నిర్వహించారు. ఇంగ్లీష్ మీడియం టెస్టులో కాకర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రథమ స్థానం దక్కించుకోగా, పాపకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానంలో నిలిచింది. తెలుగు మీడియంలో జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రథమ స్థానం దక్కించుకోగా, పడమటి నర్సాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానంలో నిలిచింది. ప్రైవేట్ పాఠశాలల విభాగంలో పడమట నర్సాపురం వశిష్ట విద్యా మందిర్ విద్యార్థులు ప్రథమ స్థానం సాధించారు. మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన పాఠశాలల విద్యార్థులను మాత్రమే జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్ కే మీరా సాహెబ్, పి సంజీవరావు, టి లక్ష్మీనరసయ్య, జన విజ్ఞాన వేదిక ఆర్గనైజింగ్ సెక్రటరీ సురపనేని శాంతకుమారి, ఉపాధ్యాయులు బోడ కృష్ణ, నిమ్మగడ్డ ఉమా, నంద్రుగురు మూర్తి, పి రామనాథం, రామిశెట్టి శ్రీనివాసరావు, సర్దార్ పటేల్, అరుణకుమారి, ఉమామహేశ్వరి, శకుంతల, బి సునీత, గుండా నాగ రమేష్, ప్రతాపరెడ్డి, సిహెచ్ యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.



## సాటి మనిషి పట్ల సఖ్యతతో జీవించడమే నిజమైన భక్తి



**కొత్తగూడెం రూరల్, మహా:** ఆదర్శ సమాజం కోసం శాంతియుత సత్ సమాజం కోసం మంచి పొరుగు వారిగా జీవించాలని ఇస్లాం బోధిస్తుంది అని జమాతే ఇస్లామి హింద్ సభ్యులు షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు. ఆదర్శ పొరుగు వారిగా, పొరుగు వారి హక్కులను నెరవేర్చడం కోసం జమాతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఈ నెల 21వ తేదీ నుండి 30 వరకు నిర్వహించబడుతున్న "హం సాయోం కే హుఖుక్ పొరుగు వారి హక్కులు" అన్న ఉద్యమంలో భాగంగా శుక్రవారం పెనగడప పంచాయతీలోని మసీదులో ఆయన మాట్లాడుతూ మనిషి సాటి మనిషి తో వ్యవహరించే తీరే నిజమైన ఆరాధన అని పేర్కొన్నారు. మీ పనుల వల్ల మీ పొరుగు వారికి ఎలాంటి ఇబ్బందీ కలిగిన మీరు విశ్వాసులు కాదు అని అన్నారని దైవాన్ని నమ్మేవారు పొరుగు వారికి ఎలాంటి ఇబ్బందీ కలగకుండా చూసుకోవాలని అన్నారు.

## నేడే సింగరేణిలో డయల్ యువర్ సీఎండీ కార్యక్రమం



**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** సింగరేణి సంస్థలో ఉత్పత్తి ఉత్పాదకత పెంపుదల రక్షణ వైద్య సేవల మెరుగుదల వంటి అంశాలపై సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎన్. బలరామ్ శనివారం సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు "డయల్ యువర్ సీఎండీ కార్యక్రమం" నిర్వహిస్తారని సింగరేణి యాజమాన్యం ఒక ప్రోటాన్లు పేర్కొంది. ఈ కార్యక్రమంలో సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియాల కార్మికులు పాల్గొనవచ్చని సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదల, రక్షణ, వైద్య సేవల పెంపుదలకు నిర్మాణాత్మక సూచనలు, సలహాలు ఫోన్ ద్వారా పంచుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నదలచిన వారు 040-23311338 నెంబర్ కు కాల్ చేయాల్సి ఉంటుందని యాజమాన్యం పేర్కొంది.

## శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలి



**బూర్గంపాడు మహా:** విద్యార్థులలో శాస్త్రీయ దృక్పధాన్ని పెంపొందిం చు కోవాలని జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్య క్షులు కె. వీరభద్రం అన్నారు. మండలస్థాయిలు చెకుముకి పరీక్ష మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జన విజ్ఞాన వే దిక ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భం గా ఆయన మాట్లాడుతూ సమాజంలో మూఢ నమ్మకాల పట్ల, శాస్త్రీయి దృక్ఫథం పట్ల అవగా హన కల్పించాలని విద్యార్థులను ఆయన కోరా రు. నకిరిపేట ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యా యులు శేషాచార్యులు మాట్లాతుతూ జనవిజ్ఞా న వేదిక శాస్త్రీయ భావను ప్రచారం చెయ్యిడం లో నిర్విరామంగా కృషి చెస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్ర మంలో జనవిజ్ఞాన వేదిక మండల సభ్యులు కామేశ్వరావు, బయ్య రాము ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## పర్యావరణ అమలు తీరుపై సైంటిస్ట్ సంతృప్తి..



**మణుగూరు, మహా:** సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలో పర్యావరణ పరిరక్షణ చర్యల అమలు తీరును పరిశీలిం చేందుకు కేంద్ర పర్యావరణ-అటవీ మంత్రిత్వ శాఖ హైద్రాబాద్ విభాగానికి చెందిన అడ్వైజర్, సైంటిస్ట్ జి కత్తుల తరుణ్‌కుమార్ శుక్రవారం పర్యటించారు. మణుగూరు విచ్చేసిన సైంటిస్ట్ కు ఏరియా జీఎం దుర్గం రామచందర్, జీఎం కార్పొరేట్ (ఎన్విరాన్‌మెంట్) బి సైదులులు స్వాగతం పలికారు. అనంతరం ఏరియా పర్యటనలో భాగంగా సైంటిస్ట్ తరుణ్‌కుమార్ మొదటగా మణుగూరు ఓసి గనిని సందర్శించి వ్యూపాయింట్ నుంచి క్వారీలో జరుగుతున్న బొగ్గు తవ్వకం, ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు. పర్యావరణ నిబంధనలను అమలు చేస్తున్న తీరుపై సంతృప్తి సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మణుగూరు ఓసి పీఓ శ్రీనివాస్, కేపియుజి పీఓ వేణుమాధవ్, డిజిఎం (సివిల్) జి శివప్రసాద్, మణుగూరు ఓసి మేనేజర్ బి వెంకటేశ్వర్లు, కేపియుజి మేనేజర్ పి నరసింహరావు తదితరులు పాల్గొన్నారు.

## సి.పి.ఐ. సభ్యత్వం నమోదు కార్యక్రమం

**బూర్గంపాడు మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం లోని మోతే పంచాయతీ చింత గుంపు ఎస్టీ కాలనీలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 2026 సభ్యత్వం నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న సిపిఐ జిల్లా సమితి సభ్యులు పేరాల శ్రీనివాసరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భారత కమ్యూనిస్టు పార్టీ డిసెంబర్ 26 నాటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని శతజయంతి ఉత్సవాలు ఖమ్మంలో ఘనంగా 5 లక్షల జనాభాతో 45 దేశాల ప్రతినిధులు హాజరవుతున్నారని,. పేదల పక్షాన పోరాడే పార్టీ సిపిఐ అని ఎన్నో ఉద్యమాలలో ప్రజల కొరకు ప్రాణాలు అర్పించిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కి ఉందని ప్రతి ఒక్కరూ డిసెంబర్ 26న ఖమ్మం బహిరంగ సభకు హాజరై విజయవంత చేయాలని అలాగే సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రజలు చూపించిన ఆదరణకు నాకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.

# చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో సత్తా చాటిన ఎక్సలెంట్ విద్యార్థులు



**పినపాక,మహా:** పినపాక మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం జనవిజ్ఞాన వేదిక తెలంగాణ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ పోటీలలో ఎక్సలెంట్ భాషా హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ పోటీలలో మండలంలోని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. మండల స్థాయిలో నిర్వహించిన ఈ పోటీలలో లో ఎక్స్లెంట్ భాష హై స్కూల్ బయ్యారంకు చెందిన విద్యార్థులు త్రీశాంత్, హేమ శ్రీ, శ్రీలేఖ చెకుముకి టాలెంట్ టెస్ట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచి ఔరా అనిపించారు. పోటీలో గెలుపొందిన ఎక్సలెంట్ భాష హై స్కూల్ కు చెందిన విద్యార్థులు పినపాక ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే .రమణ చేతుల మీదుగా ప్రథమ బహుమతిని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల స్థాయిలో ఇటువంటి చెకుముకి టాలెంట్ టెస్టులను నిర్వహించడం వలన విద్యార్థుల యొక్క ప్రతిభను గుర్తించవచ్చని సూచించారు.

# మణుగూరులో చెకుముకి టాలెంట్ టెస్ట్



**మణుగూరు, మహా:** జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ సంబరాలలో భాగంగా శుక్రవారం మణుగూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (కో-ఎడ్యుకేషన్)లో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ ఉత్సాహ భరిత వాతావరణంలో నిర్వహించారు. మణుగూరు మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఈ టెస్ట్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి భద్రయ్య, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నల్లగట్ల సత్యప్రకాశ్, జడ్పీహెచ్ఎస్ కో%-%ఎడ్యుకేషన్ పానెల్ గ్రేడ్ అడ్మిస్ట్రేస్ జి నాగశ్రీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చెకుముకి టాలెంట్ టెస్ట్ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందిస్తుందని అన్నారు. మూఢ నమ్మకాల్ని తుంచివేయడంలో జన విజ్ఞాన వేదిక కీలక పాత్ర పోషిస్తోందన్నారు. చిన్నప్పటి నుంచే సైన్స్‌పై మక్కువ పెంపొందించుకుంటే భావి శాస్త్రవేత్తలుగా ఎదగొచ్చని విద్యార్థులకు సూచించారు.

# అనధికారిక ర్యాంపుల వద్ద ట్రంచ్



**బూర్గంపహాడ్ మహా:** బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా ఉన్న అనధికారిక ర్యాంపు వద్ద శు క్రవారం మండల అధికారులు జెసిబి సహాయంతో ట్రంచ్ కొట్టారు. తాసిల్దార్ ప్రసాద్, ఎస్సై మేడాప్రసాద్, అదనపు ఎస్సై నాగ బిక్షంల తో కలిసి మండల వ్యాప్తంగా ఉన్న గొమ్మూరు, సారపాక బ్రిడ్జి కింద, మండల కేంద్రంలోని దోమల వాగు దగ్గర జెసిబి తో గోతులు తీయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తీసిన గోతులను పూడ్చి ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అవసరమైతే పీడీ యాక్ట్ నమోదు చేయడానికి వెనకాడమని హెచ్చరించారు.

# పొరుగువారి హక్కులు పుస్తకావిష్కరణ



**బూర్గంపహాడ్ మహా:** బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక లో శుక్రవారం జమాతే ఇస్లామీ హింద్ పట్టణ అధ్యక్షులు జనాబ్ జహీర్ పాషా ఆధ్వర్యంలో కమిటీ సభ్యులతో కలిసి సాజిదా మజీద్ లో పుస్తకం ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమాత్-ఇ-ఇస్లామీ హింద్ పొరుగువారి హక్కుల గురించి అవగాహన పెంచడానికి సమాజ బంధాలను బలోపేతం చేయడానికి ఒక జాతీయ ప్రచారాన్ని ప్రారంభించామని తెలియజేశారు. ఈ కార్యక్రమం ఈనెల 21 నుండి 30వ తేదీ వరకునిర్వహించనున్నట్లు వివరించారు. ఈ ప్రచారం పొరుగువారి హక్కుల గురించి అవగాహనను పెంచడం, ఒంటరితనాన్ని తగ్గించడం,సామాజిక సామరస్యాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది.అన్నారు నేటి ఆధునిక సమాజంలో ఒకే చోట నివాసం ఉంటున్న వారిలో ఒకరితో ఒకరికి ఏమాత్రం సంబంధాలు ఉండటం లేదన్నారు ఇలాంటి తరుణంలో జమాతే ఇస్లామీ హింద్ జాతీయస్థాయిలో ఉద్యమాన్ని చేపట్టి మనుషుల మధ్య ఉండాల్సిన ప్రేమ అనురాగం ఒకరికొకరు అందించుకునే సహాయ సహకారాలు గుర్తు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ సైదుద్దీన్ ,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఉద్దీపకం వర్క్ బుక్‌తో గుణాత్మక విద్య



**పినపాక, మహా:** గిరిజన సంక్షేమ ఆశ్రమ, జీపీఎస్ విద్యార్థులకు ఉద్దీపకం వర్క్ బుక్ తో గుణాత్మక విద్య అందించే అవకావం ఉంటుందని ఐటీడీఏ పీఓ బి. రాహుల్ అన్నారు. గిరిజన చిన్నారుల విద్యను బలోపేతం చేయడానికి ఉద్దీపకం వర్క్ బుక్ ప్రవేశపెట్టడం జరిగిందని, ఉపాధ్యాయులు ప్రత్యేక బాధ్యత తీసుకొని పిల్లలు తెలుగు, ఇంగ్లీషులో రాసే పదాలు తప్పులు లేకుండా పిల్లలకు అర్థమయ్యే రీతిలో బోధిస్తున్నందుకు పిల్లల విద్యాభ్యాసం మెరుగుపడిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం నాడు పినపాక మండలంలోని రామాంజనేయ పురం, దుగినేపల్లి గిరిజన సంక్షేమ శాఖ జిపిఎస్ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆయన ఉపాధ్యాయుడి పాత్ర నిర్వహించి పిల్లల చేత బోర్డుపై అక్షరమాల , వారి యొక్క తల్లిదండ్రుల పేర్లు ఎలా రాయాలో పిల్లల చేత రాయించి పిల్లలు అడిగిన ప్రతి పదాలను బోర్డుపై రాయడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిపిఎస్ పాఠశాలలో చదివే పిల్లల యొక్క విద్యాభ్యాసం పునాది నుండి పటిష్టంగా ఉండేలా ఉద్దీపకం వర్క్ బుక్ ప్రవేశపెట్టడం జరిగిందని చాలా వరకు పిల్లలు అందులోని పదాలు, కూడికలు, తీసివేతలు ఇతర వస్తువుల యొక్క పేర్లు అర్థం చేసుకొని రాయగలుగుతున్నారని, ముఖ్యంగా చదువులో వెనుక పడ్డ పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని, కొందరు పిల్లలు ఇంగ్లీషులోని పదాలు అక్కడక్కడ తప్పులు రాస్తున్నారని అందుకు అక్షరమాలకు సంబంధించిన అక్షరాలు పిల్లలందరూ తప్పులు లేకుండా రాసేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పిల్లలకు నేర్పించాల్నారు. అలాగే ఉద్దీపకం వర్క్ బుక్స్-2 వర్క్ బుక్ ప్రతి జిపిఎస్ పాఠశాలకు పంపిణీ చేసినందున ఉపాధ్యాయులు తప్పనిసరిగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వారికి బోధించి పిల్లలందరూ చదవడం రాయడం వచ్చే విధంగా చూడాలని అన్నారు.



# దేశాన్ని దోచుకుంటున్న మోదీ, అమీషా..!

**జూలూరుపాడు, మహా:** దేశంలో రానున్న రోజులలో మతోన్మాదుల మెడలు వంచేది కమ్యూనిస్టులేనని సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, బాల నరసింహ అన్నారు. డిసెంబర్ 26వ తేదీన ఖమ్మంలో జరగనున్న సీపీఐ శతవసంతాల ముగింపు బహిరంగ సభ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో గద్వాల నుండి ప్రారంభమైన సీపీఐ బస్సు జాతా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు కు శుక్రవారం చేరుకుంది. మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయం నుండి చంద్రుగొండ క్రాస్ రోడ్ అంబేద్కర్ కూడలి వరకు సీపీఐ జూలూరుపాడు మండల నాయకత్వం భారీ ఎత్తున జాతా బృందానికి స్వాగతం పలికారు. జాతాకు నాయకత్వం వహిస్తున్న సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, బాల నర్సింహ లకు పార్టీ నాయకులు పూలమాలలు, ఎర్రని కండువాలు వేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఇటీవల దేశంలో అనేక రాష్ట్రాలకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ బీజేపీని ఓడించడంలో చతికిల పడిందని అన్నారు. మరోవైపు ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలలో కమ్యూనిస్టులు పురోగమిస్తున్నారని తెలిపారు. భారత దేశంలో మావోయిస్టులు తుపాకీ గొట్టం ద్వారానే రాజ్యాధికారం అన్న తమ పంథాను వీడి ప్రజాస్వామ్య ఉద్యమాలలో కమ్యూనిస్టులతో కలిసి రావాలని కోరారు. దేశంలో చీలిపోయిన కమ్యూనిస్టులు సైతం ఏకం కావాలని పిలుపునిచ్చారు. దేశంలో నిరుద్యోగం, అధిక ధరలు పెరిగి పోతున్నాయని, రూపాయి పతనంతో మరింత ఆర్థిక మాంద్యం ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, ఖమ్మం జిల్లా కార్యదర్శి తండ్రి సురేష్, సిపిఐ వైరా ఇంచార్జ్ ఎర్ర బాబు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు చంద్ర నరేందర్, సిపిఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, ఎల్లంకి మధు, షేక్ నాగుల మీరా, పొన్నగంటి వెంకటేశ్వర్లు, యాస రోశయ్య, కొండ వీరయ్య, గుడిమెట్ల సీతయ్య, కంచర్ల రాఘవేంద్రరావు పాల్గొన్నారు.

# ఖమ్మం కలెక్టర్ అనుదీప్ కలిసిన డిప్యూటీ శిక్షణ కలెక్టర్

**ఖమ్మం, మహా:** జిల్లాకు డిప్యూటీ కలెక్టర్ (శిక్షణ) నిమిత్తం నూతనంగా నియమితులైన యం. అపూర్వ శుక్రవారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో జరిగిన ఈ సమావేశంలో, యం. అపూర్వ కలెక్టర్‌కు సాదరంగా పూలమొక్కను అందజేసి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, నూతనంగా శిక్షణ నిమిత్తం వచ్చిన డిప్యూటీ కలెక్టర్‌కు అభినందనలు తెలియజేస్తూ, ఖమ్మం జిల్లాలో ఆమె శిక్షణ విజయవంతంగా పూర్తయి, ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**జూలూరుపాడు, మహా:** మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ఆవరణంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ కొమ్మినేని పాండురంగారావు శుక్రవారం ప్రారంభించారు. మండల కేంద్రంతోపాటు కాకర్ల, నర్సాపురం, పాపకొల్లు గ్రామాలలో రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కేంద్రాలలో ఏ గ్రేడ్ ధాన్యానికి 2,389 రూపాయలు, బి గ్రేడ్ ధాన్యం 2,369 రూపాయలకు కొనుగోలు చేయటం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా సన్నధాన్యానికి 500 రూపాయలు బోనస్ ప్రభుత్వం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని రైతులు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దీపక్ ఆనంద్, సొసైటీ కార్యదర్శి నరసింహారావు, వ్యవసాయ విస్తరణ అధికారులు గోపికృష్ణ, గౌస్, సొసైటీ డైరెక్టర్ లాకావత్ హేమ్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.